## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

### అ) కింది ప్రశ్నలకు ఐదు వాక్యాల్లో సొంతమాటల్లో జవాబులు రాయండి.

1. 'ఇతరుల్ని అర్థం చేసుకున్నవాడు జ్ఞాని' ఈ వాక్యంపై మీ అభిప్రాయం రాయండి.
2. 'కోరిక, నమ్మకం, ఆశపెట్టుకోవడం' అనే మూడు అంశాల మీద ఎందుకు పట్టు సాధించాలి.
3. 'తమ విద్యార్థుల జ్ఞాన తృష్ణను తమ చైతన్యంతో, అకుంఠిత సంకల్పంతో సంతృప్తి పరచడమే!' ఈ మాటలు ఎవరినుద్దేశించినవి దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?
4. ప్రొఫెసర్ శ్రీనివాసన్ అప్పగించిన పనిని పూర్తి చేసే సమయంలో కలాం స్థానంలో మీరుంటే ఏం చేసేవారు?

### ఆ) కింది ప్రశ్నలకు పదిహేను వాక్యాలలో జవాబులు రాయండి.

1. కలాం తన ఆశయ సాధనలో ఎలా కృతకృత్యుడయ్యారు? మీ సొంత మాటల్లో రాయండి.
2. కలాం విద్యాభ్యాసం ఏ విధంగా కొనసాగిందో మీ సొంత మాటల్లో రాయండి.
3. 'మనమే విమానాన్ని తయారు చేసుకుందాం' అన్న వ్యాసంలో అబ్దుల్ కలాం ఏమి రాసి ఉంటారు?

### ఇ) సృజనాత్మకంగా రాయండి.

పాఠంలోని మూడవ పేరాను చదవండి. కలాం తన కోరికను గురించి చెప్పాడు కదా ! అలాగే మీరు కూడా మీ కోరికను చిన్నకవిత రూపంలో రాయండి.

(లేదా)

ఈ పాఠం స్ఫూర్తితో మీరే అబ్దుల్ కలాం అయితే నేటి విద్యార్థులకు ఏం చెపుతారు? సందేశమివ్వండి. ఏకపాత్రాభినయం చేయండి.

### ఈ) ప్రశంసాత్మకంగా రాయండి.

కలాం గురించి చాలా విషయాలు ఈ పాఠం ద్వారా తెలుసుకున్నారు కదా! కలాం జీవితం నుండి మనం నేర్చుకోదగినమంచి విషయాలేమిటి? వీటిలో మీరు వేటిని ఆచరణలో పెడతారు?

## III. భాషాంశాలు

### పదజాలం

### అ) కింద గీతగీసిన పదాలకు అర్థాలను రాసి ఆ పదాలను సొంత వాక్యాలలో రాయండి.

ఉదా॥ వివేకానందుడు రామకృష్ణుని పథం లో పయనించాడు.

మహాత్ములు చూపిన మార్గంలో పయనించాలి.

© SCERT not to be republished

1. ఔత్సాహికుడైన వ్యక్తి ఏ రంగంలోనైనా రాణిస్తాడు.
2. జిజ్ఞాసువు కొత్త విషయాలను తెలుసుకుంటాడు.
3. బందు కారణంగా పనులు నిలిచిపోకుండా యాజమాన్యం ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చేసింది.
4. వివేకానందుని ఉపన్యాసాలు ఎందరినో ప్రభావితం చేశాయి.
5. సుస్మితకు డాక్టరు గా ఎదగాలని ఆకాంక్ష .
6. అభ్యర్థులు ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేస్తారు.

**ఆ) పాఠం చదివి కింది పదాలను వివరించి రాయండి.**

1. ఆకాశయానం
2. అణుభౌతిక శాస్త్రం
3. సాంకేతిక విద్య
4. ప్రొఫెషనల్ చదువు
5. జ్ఞానతృష్ణ

**ఇ) ఈ పాఠంలో శాస్త్ర సంబంధ పదాలున్నాయి. వాటిని పట్టికగా రాయండి.**

ఉదా : ఏరోనాటికల్ ఇంజనీర్

© SCERT not to be republished

**ఈ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలు సమానార్థాన్నిస్తాయి. ఆ పదాలతో కొత్త వాక్యాలు రాయండి.**

1. ఆకాశంలో చుక్కలు మెరుస్తున్నాయి. ఆ గగనంలోనే చంద్రుడు కాంతులీనుతున్నాడు. అందుకే నింగి అంటే నాకెంతో ఇష్టం.
2. భూమి మీద ఎన్నో జీవరాశులున్నాయి. వసుధలో నిధి నిక్షేపాలుంటాయి. ధరణికి వృక్షాలు అందాన్నిస్తాయి.
3. ఆయనకు సుమారు ముప్పై ఏళ్ళు. ఉద్యోగంలో చేరి ఇంచుమించు ఆరు సంవత్సరాలైంది. నెలకు దాదాపు నలభైవేలు సంపాదిస్తున్నాడు.

**ఉ) కింది వాక్యాలు చదవండి. ప్రతివాక్యం లోనూ ప్రకృతి – వికృతి పదాలున్నాయి. వాటిని గుర్తించి పట్టికగా రాయండి. వాటితో కొత్త వాక్యాలు తయారు చేయండి.**

1. ఆకాశం మేఘావృతమై ఉంది. ఆకసం నిండా మబ్బులున్నాయి.
2. మా ఉపాధ్యాయుడు పాఠాలు బాగా చెప్తారు. అందుకే మా ఒజ్జ అంటే మా కిష్టం.
3. అగ్ని దగ్గర జాగ్రత్త అవసరం. అగ్గితో ఆటలాడరాదు.
4. సముద్రంలో గవ్వలుంటాయి. సంద్రంలో అలలు వస్తుంటాయి.
5. ఆకాశంలో పక్షి ఎగురుతోంది. పక్కి లా ఎగరటమంటే పవన్‌కు ఎంతో సరదా.

